
## అడల్ట్స్ ఓన్లీ!



నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

# అందమైన మజిలీ

-పి.వి. రమణకుమార్

''నా శోభనం జమ్ము-కాశ్మీర్‌లో జరగాలి''

ఫణీంద్ర మాటలు వింటూనే అక్కడున్నవారు నెత్తిమీద బాంబులు పడినంతగా భయకంపితులయ్యారు.

ఈ అభిప్రాయాన్ని ఏమాత్రం సిగ్గుపడకుండా బైటపెట్టిన కొత్త పెళ్ళికొడుకు ఫణీంద్రను పాకిస్తానీ టెర్రరిస్టును చూసినట్లు చూసారంతా.

''ఇదేం విచిత్రమైన కోరిక బావగారూ?''

కొంచెం ముందుగా తేరుకున్న హరిబాబు అడిగాడు. ఫణీంద్ర విషయం అతనికి కొంచెం తెలుసు. ఏ విషయాన్నైనా మనసులో ఎక్కువ కాలం దాచుకోకుండా నిండుకుండ భళ్ళుమని బద్దలయ్యేట్టు మాట్లాడటం, ప్రవర్తించడం ఫణీంద్ర ప్రత్యేకత.

ఇలాంటి వాళ్ళు నూటికి ఒకళ్ళయినా వుండేవుంటారు.

''నాది విచిత్రమైన కోరికేం కాదు. పెళ్ళయిన వెంటనే హనీమూన్ ట్రిప్‌గా జమ్ము వస్తానని నా ప్రాణ స్నేహితుడు రుషికి మాటిచ్చాను. వాడూ, వాడి భార్య నందిని ఎదురుచూస్తుంటారు. పెళ్ళికి రావాల్సిందే, బేడ్‌లక్-సెలవు దొరకలేదు. వెంటనే సతీసమేతంగా వచ్చేయమని టెలిగ్రాం మెసేజ్ పంపించాడు.''

అక్కడున్న వాళ్ళకి కొంచెం అర్థమయ్యేలా చెప్పాడు.

ఫణీంద్రకు ఇంద్రమాలతో పెళ్ళయ్యి నాలుగు రోజులే అయింది. నాలుగు సంవత్సరాలపాటు ట్యుటోరియల్ కాలేజీలో పనిచేసి, నాలుగు నెలల క్రితం అర్వై వేలు పోసి జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా చేరాడు.

ఆ వెంటనే ఫణీంద్ర తండ్రి రంగంలోకి దిగి, లక్ష రూపాయల కట్నంతో ఇంద్రమాల తండ్రితో బేరం కుదిర్చేశాడు. ముందు మొరాయించినా పెళ్ళి చూపుల్లో ఇంద్రమాల అందాన్ని చూసి మైకం కమ్మేసినట్లయ్యింది ఫణీంద్రకు. పైగా పేర్లు కూడా బాగా అతికినట్లయ్యాయి. 'ఫణీంద్రమాల' అనే పేరుతో రెండుమూడు కవితలు కూడా డైరీలో రాసుకు చూసుకుని మురిసిపోయాడు. అలా పేర్లు కూడా బాగా కలిసిపోయే జంట అన్నిట్లోనూ బాగా కలిసిపోతారని అప్పటికప్పుడే ఓ గట్టి నమ్మకం ఏర్పరచుకున్నాడు.

''జమ్ము కాశ్మీరంటే చాలాదూరం అనుకుంటా బాబూ..'' చాలా నిదానంగా నసిగాడు ఇంద్రమాల తండ్రి సీతారామయ్య.

''తెలుసు.''

చాలా ముక్తసరిగా చెప్పాడు ఫణీంద్ర.


''ఇదేం చోద్యం నాయనా? అత్తవారింట్లో జరగాల్సిన కార్యం అదేదో దేశంలో చేసుకు వస్తామనడం మా ఇంటా వంటా కుదరని పని..''

అప్పటివరకూ చాలా కంట్రోల్‌గా వున్న ఇంద్రమాల బామ్మ ఎగతన్నిన సోడాలో గ్యాస్‌లా నోరు విప్పింది.

''ఇవన్నీ నాకు అనవసరం. నా నిర్ణయం మారదు. రేపే నా ప్రయాణం. రెండు రోజుల క్రిందటే టిక్కెట్స్ రిజర్వేషన్ చేయించుకున్నాను.'' చెప్పాడు.

''ఎవరెవరికి?''

హరిబాబు



ఆదుర్దాగా అడిగాడు.


''మా ఇద్దరికీ..''

చెప్పి అక్కడి నుండి తనకు కేటాయించిన గదిలోకి వెళ్ళిపోయాడు ఫణీంద్ర. అతనటు వెళ్ళగానే బామ్మ శోకాలు మొదలుపెట్టింది.

''ఛ..ఆపు..శుభమా అంటూ వాళ్ళు హనీమూన్‌కు పోయేవిషయం చర్చిస్తుంటే..''

హరిబాబు గద్దింపుతో బామ్మ నోరు టీవీ కట్టేసినట్లు టక్కున కట్టేసింది.

అందరూ అల్లుడిగారి జమ్మూ ప్రయాణం గురించి సుదీర్ఘ చర్చల్లో మునిగిపోయారు.




మౌనంగా అన్నీ గమనిస్తున్న ఇంద్రమాల ఊహల్లో మంచుకొండల అంచుల వరకూ వెళ్ళిపోయింది.

★★★

విజయవాడలో బయలుదేరిన మద్రాస్ టు జమ్మూతావి ఎక్స్‌ప్రెస్ రెండున్నర రోజులపాటు సుదీర్ఘంగా ప్రయాణంచేసి జమ్మూ రైల్వేస్టేషన్ చేరుకుంది. భారతదేశపు రైల్వే లైన్లు ఇక అక్కడి వరకూ సాగి ఫుల్‌స్టాప్ పెట్టేస్తాయి. అదే ఆఖరి రైల్వేస్టేషన్.

స్లీపర్ కోచ్‌లోనుండి చేయి చేయి పట్టుకుని లగేజీ బ్యాగ్‌తో ట్రైన్ దిగారు ఫణీంద్ర, ఇంద్రమాల.

సరిగ్గా వాళ్ళరాక కోసమే ఎదురుచూస్తున్న ఫణీంద్ర డియరెస్ట్ ఫ్రెండ్ రుషి, అతని భార్య నందిని రైల్వేస్టేషన్‌లో రెడీగా వుండి సాదరపూర్వకమైన ఆహ్వానం పలికారు.

అక్కడ సాధారణ పౌరులు ఎంతమంది వున్నారో అంతకు రెట్టింపుమంది మిలటరీ వాళ్ళున్నారు.

''మైగాడ్..దేశంలోని మిలటరీ అంతా ఇక్కడే వున్నట్లుంది?'' ఆశ్చర్యపోతూ అడిగాడు ఫణీంద్ర.

''ఇక్కడ మన మిలటరీలో సగం మందిని వుంచి పోషిస్తుంది గవర్నమెంటు. ఆ విషయాలన్నీ తర్వాత మాట్లాడుకోవచ్చు పదండి'' చెప్పాడు రుషి.

నలుగురూ కలసి టాక్సీలో అక్కడికి పది కిలోమీటర్లు దూరంవున్న సత్వారీ సెంటర్‌కు చేరుకున్నారు. టాక్సీలో వస్తుంటే తల బైటికిపెట్టి తొంగి తొంగి చూస్తున్న ఫణీంద్రను అడిగాడు రుషి.

''ఏమిటలా చిన్న పిల్లాడిలా తొంగి తొంగి చూస్తున్నావ్?''

''చుట్టూ మంచుకొండలున్నాయేమోనని..'' చెప్పాడు. ఆ మాటలకి రుషి, అతని భార్య నందిని పడీ పడీ నవ్వారు.

ఇంద్రమాల మౌనంగా కూర్చుండిపోయింది. అతి ముఖ్యమైన విషయం అయితేనే కానీ పెదవి విప్పదు.

''ఈ సమ్మర్‌లో వస్తే జమ్మూలో వుండేవి మంచుకొండలు కాదు. మండుటెండలు. స్నోఫాల్స్..అవీ చూడాలంటే మంచి వింటర్ సీజన్‌లో రావాలి'' వివరించి చెప్పాడు రుషి. ఫణీంద్ర ఉత్సాహమంతా నీరుకారిపోయింది. సత్వారీ సెంటర్‌లోవున్న రుషి ఇల్లు చేరేదాకా నిశ్శబ్దంగా వుండిపోయాడు. రుషి అద్దెకు తీసుకున్న ఇల్లు మూడు గదులుంటుంది. ఎఫ్.సి.ఐలో ఆఫీసర్‌గా పనిచేస్తున్న అతని ఇంటి అలవెన్స్ కూడా గవర్నమెంట్ భరిస్తుంది.

చిన్నదయినా ఇంట్లో వుండాల్సిన వస్తువులన్నీ అందంగా అమర్చబడి వున్నాయి. రుషి..నందినీల పెళ్ళయ్యి రెండేళ్ళయ్యింది. ఇంకా పిల్లలు లేరు. హేపీ లైఫ్. వాళ్ళ బెడ్‌రూమ్‌ని ప్రత్యేకించి గెస్టులయిన ఫణీంద్ర ఇంద్రమాలకు కేటాయించారు.

ఇంద్రమాల మనసులో మధురమయిన ఊహలు గుసగుసలాడుతున్నాయి. జరగాల్సిన శోభనం తాలూకూ ఏంగ్జయిటీ నిలవనీయడం లేదు.

ఫణీంద్ర స్తబ్దుగా వుండటం గ్రహించిన రుషి ''హలో ఫణీ..డిజపాయింట్ కావాల్సిన పని లేదు. ఇక్కడి నుండి నూటయాభై కిలోమీటర్ల దూరంలో కాశ్మీర్‌కు వెళ్ళే రూట్‌లో 'పత్నీటాప్' అనే వండర్‌ఫుల్ ప్లేస్ వుంది. అక్కడికి వెళదాం. ఈరోజు రెస్ట్ తీసుకోండి. అక్కడి నుండి చూస్తే తప్పకుండా మంచు పర్వతాలు కనిపిస్తాయి'' చెప్పాడు అతడ్ని ఉత్సాహపరుస్తూ. ఫణీంద్రలో ఉత్సాహం తిరిగి పుంజుకుంది.

''అది సరే రుషీ! ఈ సిటీలో ఎక్కడ చూసినా గుడులూ..గోపురాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి?''

''జమ్మూ టోటల్‌గా హిందూస్ ఏరియా. ఇక్కడ చిన్నా, చితకా ఐదువేల గుళ్ళున్నాయి. జమ్మూని 'టెంపుల్ ఆఫ్ ది సిటీ'గా చెబుతారు.''

''మరిక్కడ టెర్రరిస్టుల గొడవలు?''

''అవన్నీ కాశ్మీర్ లోయలోనూ..బోర్డర్ విలేజ్‌సిలోనూ వుంటాయి. చూస్తున్నావుగా మన విజయవాడ సిటీలా వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్స్ అంటే మన కోస్తావాళ్ళకి ఎంత దూరమో! ఇక్కడి జమ్మూ వాళ్ళకి మిలిటెంట్లు టెర్రరిస్టులంటే అంత దూరం. అయినా ఇండియా గవర్నమెంటు ప్రజల రక్షణ వ్యవహారమంతా పోలీసుల చేతుల్లో పెట్టకుండా మిలటరీ చేతుల్లో పెట్టింది. ఎవర్ని నమ్మినా నమ్మకపోయినా మిలటరీని నమ్మొచ్చు.''

స్నేహితులిద్దరు మరికొంతసేపు ముచ్చటించుకుని భోజనాలకు లేచారు. వి.సి.పిలో ఫణీంద్ర..ఇంద్రమాల పెళ్ళి కేసెట్ పెట్టుకుని చూస్తూ భోజనాలు ముగించారు. ఇంద్రమాల చేతికి పాలగ్లాసు ఇచ్చి ఫణీంద్ర వున్న గదిలోకి నెట్టి తలుపేసి, నవ్వుతూ వెళ్ళిపోయింది నందిని.

★★★

ప్రత్యేక అర్హతలు ఏమున్నా లేకపోయినా ఈకాలం ఆడపిల్ల తన

A జోక్స్

**కావాలట**

''మమ్మీ నీకు నేనెలా దొరికాను'' వంశీ ముద్దుగా అడిగాడు తల్లిని.

''డాడీని అడిగితే యిచ్చారు'' మురిపెంగా చెప్పింది.

''మరి పక్కింటి ఆంటీకున్నాడా నాలాంటి బాబే కావాలట డాడీని అడగవా మమ్మీ!'' అమాయకంగా అడిగాడు వంశీ.

-చందూవంశీ

(నంద్యాల)

★★



**అవసరమైతే**

''ఊరుగాని ఊరెళ్ళి ఉద్యోగం చేస్తున్నావ్! నీ రూమ్‌కి మగాళ్ళ నెవ్వరినీ రానివ్వకు'' ఫోన్‌లో కూతురితో చెప్పింది తల్లి.

''నా రూమ్‌కి ఎవరినీ రానివ్వను మమ్మీ! అవసరమైనప్పుడు వాళ్ళ రూమ్‌లకు నేనే వెళతాను.'' భరోసా ఇచ్చిందా కూతురు.

-తిరుమలరాజు రఘువర్మ

(దేవుపల్లి)

★★

భర్త మంచి సరసుడై వుండాలని కోరుకుంటుంది. ప్రత్యేకంగా అలంకరించకపోయినా ఆ గది చాలా నీట్‌గా వుంది. విశాలమైన బెడ్‌పై కూర్చుని ఇంగ్లీషు మ్యాగజైన్ తిరగేస్తున్నాడు ఫణీంద్ర.

''పాలు తీసుకోండి''

అతనికి దగ్గరగా వచ్చి అడిగింది.

తలెత్తి రతీదేవిలా మెరిసిపోతున్న ఇంద్రమాల అందానికి ముగ్ధుడవుతూ ఆమె కళ్ళల్లోకి చూశాడు. అంత సూటిగా తగిలిన చూపులు చురుకు మనిపించినట్లయ్యి తడబడింది.

''ఇలా కూర్చో..''

అతను చెప్పినట్టే వచ్చి కూర్చుంది.

''పాలు నువ్వుతాగేయ్..''

''మరి మీకు?''

''నేను నిన్ను చూస్తూ..''

''ఛీ పాడు..'' సిగ్గుపడింది. ఆమె చేతిలో గ్లాసు అందుకుని తనే తాగించాడు. పైట జారిపోయింది. నిండు పాలకుండల్లాంటి వక్షోజాలు రవిక చాటునుండి బెరుకుగా చూస్తున్నాయి. వేడిగా వున్నాయి ఆమె ఉఛ్వాస నిశ్వాసాలు. నాలుగు అడుగుల దూరంలో వున్న ఎయిర్‌కూలర్ సన్నగా శబ్దం చేస్తున్నది. ఇంద్రమాల ఊహలు చిక్కగా అల్లుకుంటున్నాయి. అతను ఏవేవో చేసేస్తే బాగుండు అనుకుంది.

''పడుకుంటావా?'' అడిగాడు.

ఆ ప్రశ్నకు ఏం సమాధానం చెప్పాలో అర్థంగాక 'అలాగే' అన్నట్టు తలూపింది. ఎదురుచూసిన తొలిరాత్రిలో ఇలా ఊరికే నిముషాలు కరిగిపోతుంటే' ఆమెలో సన్నటి సెగ 'ఎంతసేపు?' విసుగ్గా అనుకున్నది.

పడుకోవటంలో ఆమె చీరకుచ్చిళ్ళు వదులై జారిపోయాయి. పాము మెలికెలాంటి నడుము మెలికె రెచ్చగొట్టేస్తున్నది. జారిపోయిన చీరలోంచి బైటపడ్డ కటి భాగం. లోతైన నాభి సుడులు తిరిగి 'ఒక్కసారి చుంబించ'మని పిలుస్తున్నట్లున్నది.

ఫణీంద్రలో చలనం కలిగింది.

ముందుకి వంగి జాకెట్ హుక్స్ తప్పించి వాటికి స్వేచ్ఛను ప్రసాదించాడు. చిన్నగా ఆమె ఒంటిమీది ఒకో వస్త్రాన్నీ తొలగించి వివస్త్రను చేశాడు.

చిరకాల కన్య నిరీక్షణ ఫలించే సమయం. బోలెడు సిగ్గు శరీరంలో ప్రతి అణువణువూ పులకరించిపోతుంటే రెండు కళ్ళూ గట్టిగా మూసుకున్నది ఇంద్రమాల.

''ఇక నిద్రపో మాలా..'' చెప్పాడు.

ఉలిక్కిపడి చూసింది ఏమీ అర్థం కానట్లు.

''మరి మీరూ?'' అన్నది.

''ఇలాగే నీ నగ్న సౌందర్యాన్ని ఈ రాత్రంతా తనివితీరా చూస్తూ గడిపేస్తాను. ఎందుకంటే మన శోభనం రేపు హిల్ ఏరియా 'పత్నీటాప్' హోటల్లో. అక్కడి నుంచే అందాల ప్రకృతి దృశ్యాలు, మంచు కొండలూ కనిపిస్తుంటాయి'' ఏదో ట్రాన్స్‌లోకి వెళ్ళిపోతున్నవాడిలా చెప్పుకుపోతున్న ఫణీంద్రను చూస్తూ 'ఈయనకిదేం పిచ్చి..ఇష్' అనుకున్నది విసుగ్గా ఇంద్రమాల.

★★★

జమ్మూసిటీకి నూట యాభైకిలోమీటర్ల ఎత్తులో మౌంట్ శివాలిక్ పర్వతాలలో వుంది 'పత్నీటాప్' అనే టూరిస్ట్ ప్లేస్. కాశ్మీర్ లోయలోకి టూరిస్టులకు ఎంట్రన్స్ నిషేధించబడటంతో టూరిస్టులకు అదే అందమైన మజిలీ. సంవత్సరం పొడుగూ చల్లగా..ఆహ్లాదంగా వుంటుంది. ఎత్తుగా పెరిగిన అందమయిన వార్నిష్ ట్రీల నడుమ కొండ చిలువలా మెలికెలు తిరిగిన ఘాడ్‌రోడ్ సరాసరి కాశ్మీర్ లోయలోకి దారితీస్తుంది. దూరంగా కనిపించే తెల్లగా మంచుతో కప్పబడిన హిమాలయ పర్వతశ్రేణులు దర్శనమిస్తుంటాయి.

టాక్సీ మాట్లాడుకుని నలుగురూ పత్నీటాప్ చేరుకున్నారు. జమ్ము టూరిజం శాఖవారు అందంగా మలచిన పచ్చిక బయళ్ళు, వాటి మధ్య కురిసిన మంచు జారిపోయే విధంగా నిర్మించిన 'హాట్ కాటేజీ'లు, పదిరూపాయిలిస్తే గుర్రాలమీద ఎక్కించుకుని తిప్పే పహాడీ కుర్రాళ్ళు. అక్కడక్కడా..అంతా చెక్కలతో నిర్మించబడిన ఆకర్షించే హోటల్స్, రెస్టారెంట్లు...ఆ వాతావరణం మరో లోకంలోకి తీసుకు వెళుతుంది.

'హోటల్ మనేకా'లో రెండు రూములు తీసుకున్నారు. ఆ సాయంత్రం నుండి రాత్రి ఎనిమిది గంటలదాకా పచ్చికబయళ్ళలో తిరుగుతూ మంచి సీనరీ కనిపించిన చోటల్లా ఫోటోలుదిగి హోటల్ రూమ్స్‌కి చేరుకున్నారు. ఆ రాత్రి రెస్టారెంట్‌లో డిమ్‌లైట్ల నీలి వెలుగులో జోక్స్ చెప్పుకుంటూ డిన్నర్ ముగించారు. అక్కడి భోజనంలో రైస్ వాడకం చాలా తక్కువ. ఉప్పు, కారం తక్కువగా ఉన్న అదోరకం రుచితో పదార్థాలు బాగానే వుండటంతో రొట్టెల భోజనం పూర్తిచేశాక 'గుడ్‌నైట్' చెప్పుకుని ఎవరి రూముల్లోకి వాళ్ళు వెళ్ళిపోయారు.


హోటల్‌గది అందమయిన చెక్కలతో నిర్మించబడింది. ఇంటీరియర్ డెకరేషన్ అంతా విదేశీ అనుకరణలో ముస్తాబయింది. కొరికేస్తున్న చలిగాలులకు శరీరాలు మంచి మూడ్‌లోకి ట్యూన్ అవుతున్నాయి. అందమైన వాతావరణం. కోరుకున్న ప్రదేశం. దూరంగా మంచుకొండలు.. తన చిరకాల కోరిక తీరబోతున్నది.

బెడ్‌మీద పడుకుని వెచ్చటి రజాయి కప్పుకుని తన్మయత్వంగా కళ్ళు మూసుకున్నది ఇంద్రమాల. ఇక వుండలేకపోయాడు. రెండు చేతులతో ఆమె భుజాలను పట్టుకుని ఆవేశాన్ని నిగ్రహించుకుంటూ చెప్పాడు. ''చలని చెప్పి స్నానం చేయలేదు కదూ! ఫ్రెష్‌గా స్నానం చేస్తే బాగుంటుంది.''

''స్నానం చేయకుండా తొలిరాత్రి ఆరంభించడం మంచిది కాదు. ముందు మీరెళ్ళి స్నానం చేసిరండి'' చెప్పి ఫణీంద్ర బుగ్గమీద గట్టిగా ముద్దు పెట్టుకుంది.

79వ పేజీ చూడండి

పడుకోవటంలో ఆమె చీర కుచ్చిళ్ళు వదులై జారిపోయాయి. పాము మెలికెలాంటి నడుము మెలికె రెచ్చగొట్టేస్తున్నది. జారిపోయిన చీరలోంచి బైటపడ్డ కటి భాగం. లోతైన నాభి సుడులు తిరిగి 'ఒక్కసారి చుంబించ'మని పిలుస్తున్నట్లున్నది. ఫణీంద్రలో చలనం కలిగింది. ముందుకి వంగి .... తప్పించి వాటికి స్వేచ్ఛను ప్రసాదించాడు. చిన్నగా ఆమె ఒంటిమీది ఒకో వస్త్రాన్నీ ....



## ఇంద్రజ వెనుకడుగు

'సొగసు చూడ తరమా' తో తనెంత మంచి నటి అన్నది నిరూపించుకుంది ఇంద్రజ. వయసూ పైబడలేదు కూడా! అయినా ఇంద్రజకు చేతిలో రెండు చిత్రాలు మాత్రమే వున్నాయి. ఇలా ఎందుకు జరుగు తోంది?! ఇంద్రజను ఆ ప్రశ్న అడిగితే, ఆమె నవ్వేసి ఊరుకుంది. చెప్పండి అని బలవంతపెడితే ఇబ్బంది పడుతూనే చెప్పింది. ''నేను నా వృత్తికి న్యాయం చేస్తున్నాను. మరి అవకాశాలు ఎందుకు రావడం లేదో నాకే తెలియదు. బహుశా అవకాశాలు విరివిగా రావాలంటే, అదృష్టమూ వుండాలేమో. ఆ అదృష్టం ఎప్పుడు వరిస్తుందా అని ఎదురు చూస్తున్నా'' అంది. ఆమె మాటల్లో కొంత నిజం వుండొచ్చుగానీ, 'ఏదో కారణం' లేకుండా 'అన్ని విధాలా ఉపయోగపడే ఒక నటిని' ఇండస్ట్రీ అంత సులభంగా దూరం చేసుకుంటుందా?!... అదంత నమ్మదగిన విషయంలా అనిపించట్లేదు మరి.

-జె.వి.బాబు

# మంచి డాడీ అనిపించుకోవాలని వుందా?

పిల్లలు రోజులో ఎక్కువ గంటలు తల్లితోనే గడుపుతారు. అందువల్ల సాధారణంగా పిల్లలకు తండ్రిపై అభిమానం పెరుగుతుంది. సాధారణంగా ఆడపిల్లలు తండ్రిని ఎక్కువ లైక్ చేస్తారు. పని భారం లేదా ఇతర కారణాలవల్ల తండ్రి పిల్లల్ని పట్టించుకోకపోవడం వలన తండ్రిపై పిల్లలకు చెడు అభిప్రాయం కలగడం కూడా కద్దు. ఈ క్రింది చిట్కాలను పాటించి మీరూ మంచి డాడీ అనిపించుకోండి.

★ తెల్లవారి కాస్త నిద్రమత్తు వదిలించుకుని పిల్లలు స్కూలుకు వెళ్లేముందు వారికి గుడ్‌మార్నింగ్ చెప్పండి. వీలయితే రెండో మూడో స్వీట్ కిస్‌లు ఇవ్వండి.

★ మధ్యాహ్నం మీ శ్రీమతికి ఫోన్‌చేసి పిల్లల్ని అడిగానని సాయంత్రం వచ్చాక చెప్పమనండి. పిల్లలెంత పొంగిపోయారో మీ శ్రీమతిని అడగండి.



★ సాధ్యమైనంతవరకూ పిల్లల పుస్తకాలు, బట్టలు మీరే కొనండి. వీలయితే వెంట పెట్టుకుని షాపింగ్ చేయండి.

★ ఇంటికి వచ్చిన వెంటనే శ్రీమతితో శబ్దంలేకుండా ప్రవర్తించినా పిల్లల్ని మాత్రం పెద్ద గొంతుతో పిలిచి కౌగలించుకోండి.

★ భోజన సమయంలో పిల్లలకు ఏది ఇష్టమో అది చేయవోయ్ అని శ్రీమతికి ఆర్డర్ వేయండి. అప్పుడు పిల్లల ముఖంలో ఆనందం మీరే గమనించండి.

★ టైమ్ లేకపోయినా పిల్లల హోమ్‌వర్క్ ఒకసారి చెక్ చేయండి. ఫస్ట్ రావాలని ప్రేరేపించండి. ఫస్ట్‌క్లాస్‌లో మీ డాడీ కన్నా మీకే ఎక్కువ మార్కులు వచ్చాయిరా అని పొగడండి.

★ పిల్లలు పడుకునేముందు దుప్పటి కప్పి నుదుటిపై ముద్దు పెట్టండి. పిల్లల బుగ్గలపై ముద్దుల కంటే నుదుటిపై పెడితే ఎక్కువ స్పందిస్తారు. హిప్నటైజ్ చేసినట్లు చక్కగా పడుకుంటారు.

★ నీ బర్త్‌డే మరచిపోయానమ్మా అని అబద్ధమాడి సడెన్‌గా మంచి బహుమతి చూపించండి. పిల్లలకు మీపై అభిమానం ఎంత పెరిగిపోతుందో చూడండి.

★ మమ్మీ చిరాకుపడితే నాకు చెప్పండి. మమ్మీ పని నేను పడతాను అని పిల్లలకు హామీ ఇవ్వండి. మీ శ్రీమతి ఉడుక్కోవడం, పిల్లలు నవ్వుకోవడం ఎంత మంచి దృశ్యమో కదా!

★ ప్రతి వారం కాకపోయినా నెలకోసారైనా పిల్లల్ని అలా షికారుకో, షాపింగ్‌కో తీసుకెళ్లండి.

★ తప్పనిసరిగా తిట్టినా కొట్టినా వెంటనే సర్దుకుని, నిన్ను రెండు కొట్టాను కదా, డాడీని నాలుగు కొట్టేయ్ అనండి. సెకండ్స్‌లో పిల్లల ముఖం నార్మల్‌గా అవుతుంది.

★ అన్నీ పెద్దలు చెప్పినట్లే నడుచుకోవాలని కాకుండా కాస్త వాళ్లకీ స్వేచ్ఛ ఇవ్వండి. మీరు మంచి డాడీ అని వారే స్టర్టిఫై చేసేస్తారు.

**-డా. ఆళ్ల లక్ష్మీరమణ**

నరాలు జివ్వుమన్నాయి. ఇన్నాళ్ళ బ్రహ్మచర్యంలో ప్రకంపనలు మొదలయ్యాయి. ''రెండు నిముషాల్లో స్నానం చేసి వస్తాను'' చెప్పి హుషారుగా ఈల వేసుకుంటూ అటాచ్‌డ్ బాత్‌రూమ్‌లోకి వెళ్ళిపోయాడు.

టేబిల్‌పై ఫిక్స్ చేయబడిన కలర్ టీవీ ఆన్‌చేసి హిందీసాంగ్స్ చూడటంలో నిమగ్నమైంది ఇంద్రమాల. ఉన్నట్లుండి బాత్‌రూమ్‌లో నుండి వెర్రికేక..ఆ వెంటనే 'దభీ'మన్న శబ్దం వినబడేసరికి కెవ్వున కేకపెట్టి బాత్‌రూమ్ దగ్గరికి వెళ్ళి, సరిగా వేయని తలుపు, బోల్టు ఊడేట్టుగా ఒక్క నెట్టు నెట్టి లోపలికి వెళ్ళింది.

ఫణీంద్ర వెల్లకిలా స్పృహలేకుండా పడిపోయి వున్నాడు. ఇంద్రమాలకు ఏం చేయాలో అర్థంకాక, పెద్దగా ఏడుస్తూండిపోయింది. ఆ వెంటనే రుషి, నందిని వాళ్ళు గుర్తుకువచ్చి లేచి ధైర్యం తెచ్చుకుని టవల్ తీసుకువచ్చి నగ్నంగావున్న ఫణీంద్ర శరీరంపై కప్పి పరుగున వెళ్ళి ప్రక్క రూమ్ తలుపు బాదింది.

రుషి, నందిని వచ్చి చూసి ఆశ్చర్యపోయారు. ఫణీంద్రను ముగ్గురూ కలిసి బెడ్‌మీదికి చేర్చారు. ఫస్ట్‌ఎయిడ్ చేసిన కొద్ది నిముషాల తర్వాత నిదానంగా కళ్ళు తెరిచాడు ఫణీంద్ర.

ఆదుర్దాగా అతని వైపే చూస్తూ రుషి..నందిని..ఇంద్రమాల కనిపించారు.

''ఫణీ ఏమైంది? ఎందుకలా పడిపోయావ్?'' అడిగాడు రుషి ఫణీంద్ర తేరుకుని కళ్ళు తెరిచినందుకు కొద్దిగా రిలీఫ్‌గా ఫీలవుతూ.

''మరి..మరి..వేడినీళ్ళ స్నానం చేద్దామని గీజర్ వేయబోయాను. బేడ్‌లక్. ప్లగ్‌లో వేలు పెట్టాను. కరెంట్ షాక్ కొట్టింది. ఎగిరి అవతల పడ్డాను. అబ్బా..ఈ కుడికాలు బెణికినట్లుంది..'' నీరసంగా చెప్పాడు.

''ఇంకానయం. పెద్ద ప్రమాదం ఏమీ జరగలేదు. పోనీ లెండి, కాలునొప్పి నాలుగు రోజుల్లో సర్దుకుంటుంది'' చెప్పింది నందిని.

ఫణీంద్ర నీరసంగా చూసాడు ఇంద్రమాల వైపు. ఆమె కళ్ళు వర్షిస్తున్నాయి.

అంతా అప్‌సెట్. కాలు కదల్చడానిక్కూడా వీల్లేని బాధ. తెల్లారిన వెంటనే టాక్సీ చేసుకుని జమ్మూ వచ్చేసి..రెండురోజులు రెస్ట్ తీసుకుని ప్రాణస్నేహితుడి దగ్గర వీడ్కోలు తీసుకుని తిరుగు ప్రయాణం అయ్యారు. ఫణీంద్ర కాలు నడవటానిక్కూడా వీలుపడలేదు.

★★★

ఆ గదిలో మల్లెలు గుభాళిస్తున్నాయి. జమ్ము నుంచి వచ్చి వారం రోజులైంది. ఫణీంద్ర కాలునొప్పి తగ్గిపోయింది. ఉత్సాహంగా వున్నాడు. గదిలోకి పాలగ్లాసుతో అడుగు పెట్టింది ఇంద్రమాల. ఇక ఏమాత్రం కొద్ది సమయాన్ని కూడా వేస్ట్‌చేయదల్చుకోలేదు. ఆమె చేతిలోని పాలగ్లాసు అందుకుని గట గటా తాగేసి మిగిల్చిన కొద్ది పాలను ఇంద్రమాలచేత తాగించి, అమాంతం ఆమెను ఎత్తుకుని మంచం మీదికి విసిరాడు. ఇంద్రమాల పకపకా నవ్వుతూ అన్నది.

''మొత్తం మీద మా బామ్మ అన్నట్లే జరిగింది. ఎక్కడ జరగాల్సింది అక్కడే జరగాలి.''

''అవును. మీ బామ్మగారిది సామాన్యమైన వాక్కా! బ్రహ్మవాక్కు. ఖచ్చితంగా జరిగి తీరింది. అదిసరే..ఇదేమిటి మన బెడ్‌కు ఆ పక్కా..ఈపక్కా..ఐసు బ్లాకులు పెట్టించావ్?'' ఆశ్చర్యపోతూ అడిగాడు.

''మా అన్నయ్య హరి..పాపం బావగారి కోరిక ఇలా తీర్చాడు. ఇవే మంచు కొండలనుకోండి'' అని పడీ పడీ నవ్వుతూన్న ఇంద్రమాలను ఉక్రోషంతో కౌగిలించుకుని ముద్దులతో నింపేశాడు.

ఊరించి..ఊరించి..నిరీక్షణలో ముంచి తేల్చిన మొదటి అనుభవంలో ఆ ఇద్దరూ ఏకమైపోయారు.

★